4న ప్రతిభా పురస్కారాలు

కాచిగూడ: కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాల్, మున్నూరుకాపు ట్రస్ట్ భవన్‌లో అక్టోబర్ 4వ తేదీన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు విద్యార్థి వసతి గృహం ఈఓ అంజనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొంటారని చెప్పారు.

సరస్వతీదేవికి స్వర నీరాజనం

నల్లకుంట: జ్ఞానం, విద్య, కళలకు ఆది దేవతగా భావించే మహా జ్ఞాన సరస్వతీదేవికి మూలా నక్షత్రం రోజున పలువురు సంగీత విద్వాంసులు స్వర నీరాజనం అర్పించారు. నల్లకుంట శివం సెండికేట్ బ్యాంక్ చౌరస్తా సమీపంలోని శ్రీసరస్వతి సంగీత విద్యాలయంలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీత విద్యాలయం ప్రిన్సిపల్, పంచశత వీణా గానరత్న పోపూరి శ్రీనివాసశర్మ, వర్ధమాన గాయిని యశస్వినిల శిష్య బృందం ఆలపించిన కీర్తనలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు సరస్వతీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాధితులకు బియ్యం పంపిణీ

కాచిగూడ: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడిన వరద బాధిత కుటుంబాలను మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి పరామర్శించారు. ఈ సందర్భంగా గోల్నాక డివిజన్ పరిధిలో మూసీ పరీవాహక ప్రాంతలైన కృష్ణానగర్, సంజయ్‌గాంధీనగర్, ఖాజా గరీబ్ నగర్ తదితర బస్తీల్లో ఒక్కో కుటుంబానికి 5 కిలోల చొప్పున బియ్యం అందజేశారు.

టీఆర్‌ఎస్‌యూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా హరిబాబుయాదవ్

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్ర సదర్ ఉత్సవ సమితి (టీఆర్‌ఎస్‌యూఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ముషీరాబాద్‌కు చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఎడ్ల హరిబాబుయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన నియామకాన్ని ఉత్సవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్‌యాదవ్, యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్‌యాదవ్ ప్రకటించారు. మంగళవారం ముషీరాబాద్‌లోని యాదవ మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎడ్ల హరిబాబుయాదవ్ మాట్లాడుతూ... సదర్ ఉత్సవాలు అక్టోబర్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరగనున్నాయని పేర్కొన్నారు. సదర్ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం రూ.10కోట్లలను మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం సదర్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించడం అభినందనీయమని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కమిటీలో పదవీ బాధ్యతలు అప్పగించినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమపూజ

నల్లకుంట: బాగ్ అంబర్‌పేటలోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం భక్తుల సాయినామ స్మరణతో మార్మోగుతోంది. సాయిబాబా 107వ పుణ్యతిథి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సాయిబాబా మూల విరాట్‌కు అభిషేకం చేశారు. అనంతరం హారతి ఇచ్చి పేదలకు అన్నదానం చేశారు. అలాగే సాయిబాబా సంస్థాన్ పారాయణ బృందంచే శ్రీ లలితా సహస్రనామార్చనతో 'కుంకుమ పూజ'నిర్వహించారు. పుణ్యతిథి ఉత్సవాల్లో బుధవారం (నేడు) ఉదయం 9 గంటలకు పారాయణ బృందంచే 'శ్రీ గురుచరిత్ర పారాయణం'ఉంటుందని సాయిబాబా సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ముషీరాబాద్: భారత సత్య సంఘం ఆధ్వర్యంలో రాంనగర్‌లోని హరినగర్ అబ్బుసాయి అపార్ట్‌మెంట్ వద్ద మంగళవారం జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ముఠా జైసింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కిమ్స్ ఆసుపత్రి వైద్యులు దాదాపు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలు, మందులను అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పరీక్షించి రక్త హీనత బాధితులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కర్, భాను, వెంకట్‌రావు, కిరణ్‌కుమార్, మురళీ, రాజు, చారి, నర్సింహ్మమూర్తి, బాలభారతి పాల్గొన్నారు.

డబ్ల్యూబీటీఐ అవార్డు ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5న వరల్డ్ టీచర్స్ డే పురస్కరించుకుని విద్యా బోధన, సాహిత్య సాంస్కృతిక కళ, క్రీడా రంగాల్లో అత్యుత్తమ శిక్షణ ఇస్తున్న గురువులను సత్కరించేందుకు గాను వరల్డ్ బెస్ట్ టీచర్ ఇంటర్నేషనల్ (డబ్ల్యూబీటీఐ) అవార్డుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఈఎస్‌ఎస్ నారాయణ మాస్టర్ తెలిపారు. ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9652347207లలో సంప్రదించాలన్నారు.

నియామకం

కాచిగూడ: బీసీ సంఘం కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా చెరుకు మణికంఠను నియమిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం కాచిగూడలో మణికంఠ మాట్లాడుతూ... ఓయూ విద్యార్థి నేతగా ఎన్నో ఉద్యమాలు చేశానన్నారు. కార్మికుల సంక్షేమం వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

దుర్గాదేవీ నమోస్తుతే.!

భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు

దుర్గామాత అలంకరణలో శంకరమఠం శారదాంబ, న్యూరామాలయ సరస్వతీదేవి, జైస్వాల్ గార్డెన్ అమ్మవారు, అంబర్‌పేట మహంకాళి






ముషీరాబాద్‌లో జరిగిన మాతా జాగారణ్‌లో ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియ



న్యూనల్లకుంట సూర్యవంశీ అసోసియేషన్ మండపంలో పూజలు



చిన్నారులకు వేద ఆశీర్వచనం అందజేస్తున్న పండితుడు



నింబోలిఅడ్డలో అమ్మవారి మండపంలో భక్తులు



గోల్నాకలో గిరిజా కల్యాణం నృత్యరూపకం ప్రదర్శన



వెస్ట్ పార్సిగుట్టలో.. ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు తదితరులు





ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో కుంకుమార్చన, లలితసహస్ర నామ పారాయణ చేస్తున్న మహిళలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో కనులపండువగా జరుగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారికి కుంకుమార్చనలు, చండీహోమం, సహస్రనామార్చనలు నిర్వహించారు. ఆలయాల పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. ఆలయాలు, మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మంగళవారం (తొమ్మిదో రోజు) అమ్మవార్లను దుర్గాదేవీగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ముషీరాబాద్‌లోని భరత్‌నగర్‌లో ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర నాయకులు జమాల్‌పూర్ నందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మంగళవారం మాతా జాగారణ్, అఖండ జ్యోతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

– ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం



పూజలు చేస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు



వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు



చిక్కడపల్లిలో దుర్గాదేవి పూజలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు



గాంధీనగర్‌లో జరిగిన పూజలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జైసింహ, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్



చిక్కడపల్లిలో విశ్వశాంతి హోమం జరుపుతున్న నిర్వాహకులు బాలరాజ్‌గౌడ్



దోమలగూడలో అన్నదానం చేస్తున్న మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, జి. వెంకటేష్ తదితరులు



నేతాజీ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదానం



బ్యాగులు పంపిణీ చేస్తున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



దోమలగూడ హనుమాన్ దేవాలయంలో హోమం

ప్రభుత్వ వాహనాలకు అద్దెలు చెల్లించండి

ముషీరాబాద్: ప్రభుత్వ కార్యాలయాలల్లో ఉన్నతాధికారులకు వినియోగించే వాహనాలకు రెండేళ్లగా అద్దెలు సక్రమంగా చెల్లించడం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అద్దె వాహనాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.నర్సింగ్‌యాదవ్, ఉపాధ్యక్షులు ఆయూబ్, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి రవియాదవ్, మహ్మద్‌గౌస్ తదితరులు మంగళవారం ఆర్.కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అద్దె వాహనాదారుల కుటుంబ సభ్యులు పెండింగ్ బిల్స్ క్లియర్ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కుటుంబాలను పోషించలేని పరిస్థితి



ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిల చెల్లింపు చేయకపోతే ఆత్మహత్యలే గతి అని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా అద్దె రేట్లు పెంచాలని పెరుగుతున్న నిత్యవసర వస్తువుల రేట్లకు అనుగుణంగా తమ రేట్లను కూడా పెంచాలని కోరారు. అద్దె బకాయిలు చెల్లించకపోతే అద్దె వాహనాల అసోసియేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్‌ను పాటిస్తామని హెచ్చరించారు.

గోల్కొండలో డిస్కౌంట్ సేల్

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ గోల్కొండ(లేపాక్షి) దసరా, దీపావళి పండుగ సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని షోరూమ్‌లో డిస్కౌంట్ సేల్ నిర్వహిస్తున్నట్లు మేనేజర్ గాయత్రీ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ఇప్పటికే అన్ని వస్తువుల రేట్లు తగ్గాయని దీనికి తోడు ప్రతి వస్తువుపై 20 శాతం డిస్కౌంట్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. నిర్మల్ పెయింటింగ్స్, బిగ్రీ వేర్, డ్వాక్రా క్రాఫ్ట్, చేరియాల్ స్క్రోల్ పెయింటింగ్స్, బంజారా నీడిల్ క్రాఫ్ట్, జ్యూవెలరీ, పెంబర్తీ గ్రాస్ వేర్, సిల్వర్ పిలిగ్రీ, చీరలతో పాటు లెదర్ ఉడ్, ఫర్నిచర్ తక్కువ ధరకే లభిస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల్లో పోటీ చేసేందుకు మేదర్లు ముందుకు రావాలి

కాచిగూడ: స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి మేదర్లు ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర మేదరి (మహేంద్ర) సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేపీ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం బర్కత్‌పురలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా మేదర్లు ఎదిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఆ దిశగా మేదర్లు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఎన్నిల్లో గెలిచే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వివిధ పార్టీల నుంచి ఎంపీటీసీలుగా, జడ్పీటీసీలుగా, సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా, జిల్లా పరిషత్ చైర్మన్లుగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న వారు తమ వివరాలను రాష్ట్ర మేదర సంఘానికి



సమావేశంలో మాట్లాడుతున్న కేపీ మురళీకృష్ణ

పంపించాలని ఆయన కోరారు. మేదర సంఘం తరపున ఆయా పార్టీలపై ఒత్తిడి తీసుకొచ్చి మేదర్లకు పార్టీల టికెట్లు వచ్చే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుట్ట యాదగిరి, జోర్రిగల శ్రీధర్, పాతకోటి మహేష్, తుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కేసి పువ్వేసి చందమామ

అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

బతుకమ్మకుంట వద్ద ఏఎంహెచ్‌ఓ డా. హేమలత






బతుకమ్మవేడుకలకు ముందు పూజల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



నల్లకుంట విజ్ఞానపురి కాలనీలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బతుకమ్మ వేడుకల్లో ప్రథమ బహుమతి గెలిచిన మహిళను సన్మానిస్తున్న ఎమ్మెన్ శ్రీనివాసరావు



బతుకమ్మకుంట వద్ద కాంగ్రెస్ నాయకురాలు ఉష





తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు అద్దం పట్టేలా సద్దుల బతుకమ్మ వేడుకలు కనులపండువగా జరిగాయి. అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ శోభ సంతరించుకుంది. యువతులు, మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. బతుకమ్మ ఆటపాటలతో కాలనీలు, బస్తీల్లో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం సాయంత్రం ప్రారంభమైన వేడుకలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో చూడముచ్చటగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హాజరై పేరుపేరునా ఆడపడుచులను పలకరిస్తూ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం



అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్ బతుకమ్మ సంబురాలు భారీగా హాజరైన మహిళలు



బతుకమ్మకుంట వద్ద బతుకమ్మలతో మహిళలు



బతుకమ్మ ఆడుతున్న కావ్యాకిషన్‌రెడ్డి



శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద...